REGD: NO. H. 18 ఏడ్ర్రతి 0-20 పై. 18-12-64 శుక్రవారం

# జమీన్‌రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 36 ] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [ సంచిక 51

# తిమ్మారెడ్డిగారి ప్రజాసంఘాలు
## కాంగ్రెస్‌లో మళ్లీ కొత్త కలకలం!

జిల్లాలు, తాలూకాలతో సహా అన్ని స్థాయిల్లోను ప్రజల ఇబ్బందులను ప్రభుత్వానికి తెలియజేసి వాటిని తొలగించేటందుకు ప్రయత్నించడానికని చెప్పి, చిన్నచిన్న సంఘాలను ఏర్పాటుచేస్తాను అని ప్రదేశ కాంగ్రెసు అధ్యక్షుడు పెద్దిరెడ్డి తిమ్మారెడ్డిగారు చేసిన ప్రకటన స్థానిక రాజకీయ వర్గాలలో రకరకాల అభిప్రాయాల ప్రకటనకు అవకాశం కల్పించింది. ఈ 'విశ్వామిత్రసృష్టి' వుద్దేశమేమిటని ప్రశ్నించేవారిసంఖ్య చాలావుంది.

ఇన్నాళ్ళకు ప్రజలకు నిత్యం ఇబ్బందులంటూవుంటాయని, వాటిని తొలగించడానికి ప్రయత్నించవలసినబాధ్యతంటూ అధికారంలోవున్నపార్టీకి వుంటుందని ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుర్తించడం, వాటిని తొలగించడానికి పూనుకొనడం సంతోషించదగినదని కొందరంటున్నారు. అట్టు మాత్రం అభిలషణీయంకాదాఅని విమర్శకుల మరోప్రశ్న.

తిమ్మారెడ్డిగారు తమ పూర్వాశ్రమంలో ఆదార్య రంగాగారిశిష్యుల్లో వొకరు. "దళారంకుడు రంగా" అని కొందరు ఆయన్ను హేళనచేసినప్పటికీ, రంగాగారి వ్యవస్థీకరణపద్ధతులు చాలా శక్తివంతమైనవి. వాటికీ కమ్యూనిస్టుపద్ధతులకు సామ్యం చాలావుంది. రాష్ట్రమంతటా వ్యక్తిగతమైన తన అనుచరవర్గాన్ని సృష్టించుకునేందుకు తిమ్మారెడ్డిగారు వుద్దేశిస్తున్నారని ఆయన విమర్శకులు చెబుతున్నారు.

ఏమైనప్పటికీ కాంగ్రెసులో మళ్ళీ క్రొత్త కలకలం బయలుదేరింది. ప్రదేశ్ కాంగ్రెస్ కార్యాలయమైన గాంధీభవనంలో

—తరువ 7-వ పేజీలో

### హైదరాబాదులేఖ
మావిలేఖరి

ఏ స్థానిక ఎం. ఎల్. ఏ. గారో తన బంధువర్గానికో, లేక తనను ఎన్నికల్లో గట్టిగా సమర్థించిన పలుకుబడికల వ్యక్తులకో సంబంధించిన విషయాలను తనకనుకూలంగావున్న మంత్రిగారిదగ్గరకుపోయి, అనుకూలమైన వుత్తర్వులను సంపాదించుకొనడంకన్న, ఒక సంఘమంటూయేర్పడి, అందరి యిబ్బందులను, కష్టనిష్ఠూరాలను పరిశీలించి సహాయంచేయడానికి పూనుకొనడం యెప్పటికైనా మంచిదే. కాని ఈ పనిని సాధించడానికి తిమ్మారెడ్డిగారు అవలంబిస్తున్న విధానం, పద్ధతి కొందరి విమర్శకు, అనుమానాలకూ దారితీస్తున్నది.

స్థానిక కాంగ్రెసుసంఘాలన్నీ ఇలాంటి బాధ్యతలు నిర్వర్తించడానికి కాకపోతే మరెందుకువున్నట్లూ అనేది ఒకప్రశ్న. కాంగ్రెసుసంఘాలుకాక, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు స్వయంగా ప్రతిజిల్లాలో, తాలూకాలో తను యోగ్యులనుకున్న వారితో సంఘాలు యేర్పాటుచేస్తే, అవి కాంగ్రెసుసంఘాలను నిరాదరించి, వాటికి పోటీగా వేరేసంఘాలను, వాటి వుద్దేశమేమైనా, యేర్పాటుచేసినట్లేకాదా అనేది రెండవప్రశ్న.

కాంగ్రెసుసంఘాలు ప్రస్తుతం ప్రజల యిబ్బందులను తొలగించేటటువంటి బాధ్యతలను నెరవేర్చేస్థితిలోలేవని తిమ్మారెడ్డిగారుబహిరంగంగానేచెప్పారు.కొంతవరకు అది నిజంకూడా. అయితే దానికి విరుగుడు 'పోటీ'గా కనపడే వేరేసంఘాలను పైనుంచి సృష్టించడంకన్న, కాంగ్రెసు సంఘాలచేతనే చిన్నచిన్న వుపసంఘాలను ఉత్సాహవంతులతో కూడినవి ఏర్పాటు చేయించి, అవి కార్యశీలత్వం ప్రదర్శించే



విజయలక్ష్మి పిక్చర్సువారి రాజోయే చిత్రంలో రాజశ్రీ

టెలిఫోన్ - ఆఫీసు : 294. ఫ్యాక్టరీ : 496. రెసిడెన్సు : 492.

## పూర్ణా బిస్కెట్ ఫ్యాక్టరీ
సుబేదారుపేట - నెల్లూరు

### క్రిస్మస్ - నూతనవత్సరము - సంక్రాంతి
సందర్భమున మా హృదయ పూర్వక అభివందనములు తెలియచేయుచున్నాము.

నిపుణులచే స్వచ్ఛమైన నేయి - వెన్నతో తయారైన కేకులు - బిస్కత్తులు - రొట్టెలు వాడి చూడండి.

★★★★ బహుమతులకు ప్రత్యేకముగ తయారుకాబడుచున్నవి ★★★★

★ ★

ఆల్‌మండ్ పేస్టు
ఫ్లవర్ బేస్కెట్
ఫ్రూట్ బేస్కెట్
పైనాపిల్
ఫ్రూట్ బంచ్



కస్టర్డ్ ఫ్రూట్
ఆరంజి ఫ్రూట్
స్టీమర్ - చర్చి
క్రో కొడైల్
ఆటీన్ - డైమండ్

★ ★

హౌస్‌హోల్డు బిస్కత్తులు : కిలో రూ. 5.

-ఇంకోసంగతి:- మావద్ద క్రొత్తసంవత్సరానికి - క్రిస్మస్‌కు - సంక్రాంతికి రకరకాల గ్రీటింగుకార్డులుగూడ వున్నవండి.

తమరు ఒకసారి వచ్చి చూడండి : సుస్వాగతము.

మా సరుకులు క్రిందిచోట్లకూడ లభించును:-
ట్రంకురోడ్డు : పూర్ణాక్యాంటీన్.
ఆత్మకూరుబస్టాండు : నెల్లూరు

★

"నాల్కమీద పెడితె నలిగిపోతది రొట్టె.
కంటినిండ జూస్తె కరిగిపోద్ది
స్పెషలు బన్ను, లేదు చెప్పసాధ్యముగాదు
పూరిది క్రొత్త సృష్టి ఫస్టు క్లాస్!" —శివారెడ్డి.

